# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 81 | పేజీలు: 4 | వెల: 4/- | శనివారం ● 12, అక్టోబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## అసోంలో భూకంపం

### రిక్టర్ స్కేలుపై 4.2 తీవ్రత నమోదు

**గౌహతి,(నమస్తే ఉదయం):** అసోంలో భూప్రకంపనలు సంభవించాయి. ఉత్తర-మధ్య ప్రాంతంలో రిక్టర్ స్కేలుపై 4.2 తీవ్రతతో భూకంపం నమోదయినట్లు అధికారులు వెల్లడించారు. బ్రహ్మపుత్ర ఉత్తర ఒడ్డున ఉన్న ఉదల్ గురి జిల్లాలో ఉదయం 7:47 గంటలకు భూకంపం సంభవించింది. భూకంపం 15 కిమీ. లోతులో నమోదైనట్లు జాతీయ భూకంప కేంద్రం తెలిపింది. ఇక భూకంప కేంద్రం నిర్దిష్ట స్థానం గౌహతికి ఉత్తరాన 105 కిమీ. , అసోం- అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు




లోని తేజ్ పూర్‌కు పశ్చిమాన 48 కిమీ. దూరంలో ఏర్పడింది. కాగా పొరుగున ఉన్న దర్రాంగ్, తమూల్పూర్, సోనిత్ పూర్, కామ్రూప్, బిశ్వనాథ్ జిల్లాల్లో కూడా ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.



తెలంగాణ సాధనకు ఈ కార్యక్రమమే స్ఫూర్తి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మికి అభినందనలు

సనాతన ధర్మంలో నేను ఉండదు.. మనం ఉంటుంది: వెంకయ్య

తెలుగు రాష్ట్రాల సీఎంలు కలిసి పనిచేయాలి: దత్తాత్రేయ

రాజకీయాలంటే అసహ్యించుకునేలా విమర్శలు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

సీఎం సెక్యూరిటీ సిబ్బంది హత్యాయత్నం చేశారు: మాడభూషి శ్రీధర్



# అలయ్ బలయ్‌తోనే రాజకీయ జేఏసీ

**హైదరాబాద్, అక్టోబరు 13 (నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర సాధనకు 'అలయ్ బలయ్' స్ఫూర్తి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన ఆలస్యమవుతోందని భావించిన తరుణంలో రాజకీయ జేఏసీ ఆవిర్భవించిందని.. దాని ఏర్పాటుకు స్ఫూర్తి అలయ్ బలయ్ కార్యక్రమమేనని చెప్పారు. ఆ జేఏసీ ఫలితంగా ఆరెస్సెస్ నుంచి ఆర్‌ఎసయూ వరకు, కమ్యూనిస్టుల నుంచి కాంగ్రెస్ వరకు.. అన్ని వర్గాలు కార్యోన్ముఖులయ్యాయని వివరించారు. తెలంగాణ ప్రజలకు అతిపెద్ద పండగ అయిన దసరా అనగానే పాలపిట్ట, జమ్మిచెట్టు గుర్తుకు వచ్చినట్లుగానే అలయ్ బలయ్ అనగానే బండారు దత్తాత్రేయ గుర్తుకొస్తారని చెప్పారు.

ఇలాంటికార్యక్రమాలకు రాజకీయాలతో సంబంధం లేదన్నారు. అందుకే ప్రభుత్వం తరపున, కాంగ్రెస్ తరఫున తాను, మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు హాజరయ్యారని రేవంత్ అన్నారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి రేవంత్ హాజరయ్యారు. అలయ్ బలయ్ నిర్వహణ కమిటీ చైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి అధ్యక్షతన కొనసాగిన ఈ కార్యక్రమంలో ఉత్తరాఖండ్, రాజస్థాన్, మేఘాలయ గవర్నర్లు, వివిధ పార్టీల ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఉద్యమం సంద ర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయ పార్టీలు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించుకోగా.. దత్తాత్రేయ అలయ్ బలయ్‌తోనే జెండాలకు, అజెండాలకు అతీతంగా రాజకీయ జేఏసీ ఏర్పడిందని చెప్పారు. దత్తాత్రేయ వార సురాలిగా అలయ్ బలయ్‌ని నిర్వహిస్తున్న విజయలక్ష్మిని రేవంత్ అభినందించారు.

ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ... మన సంప్రదాయాలను భావి తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి ఎంతో ఉన్నతమైందని కొని యాడారు. సమాజంలో సమైక్యతా వారధుల నిర్మాణాన్ని ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా గుర్తించి, ఆ దిశగాకృషి చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. పండగలకు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ప్రాముఖ్యత కూడా ఉందన్నారు. సనాతన ధర్మంలో నేను, నాది అన్నది లేదని.. మనది, మనందరిది అని ఉంటుందని తెలిపారు. తెలుగు రాష్ట్రాల సీఎంలు కలిసి మెలిసి పనిచేయాలని, రెండు రాష్ట్రాలను దేశంలో నంబర్ వన్‌గా నిలపాలని హరి యాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆకాక్షించారు.

సామాన్య కుటుంబం నుంచి వచ్చిన రేవంత్ ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ముఖ్యమంత్రి కావడం గొప్ప విషయం అని ప్రశంసించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. అలయ్ బలయ్ గొప్ప కార్యక్రమం అన్నారు. ఎన్నికల సమయంలో పార్టీలు విమర్శలు చేసుకోవచ్చు కానీ, ఎన్నికల తర్వాత పేదల సంక్షేమం, అభివృద్ధిపైనే దృష్టిపెట్టాలని చెప్పారు. దురదృష్టవశాత్తు రాష్ట్రంలో అది లోపించిందని, నోటితో చెప్పలేని విధంగా పార్టీలు విమర్శలు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలంటే ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. దత్తాత్రేయ పేరు వినగానే హోలీ, అలయ్ బలయ్ గుర్తుకొస్తాయని.. దత్తాత్రేయ హోలీ ఆడితే 3 నెలలపాటు రంగు పోదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

మిగతా.. 2లో




## రవాణాశాఖలో కార్డుల్లేవ్!

### నెల నుంచి అందుబాటులో లేని స్మార్ట్ కార్డులు

### ఆర్‌సీలు, డ్రైవింగ్ లైసెన్సులు ఎప్పుడో?

### వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

### త్వరలోనే వస్తాయంటున్న అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 13 (నమస్తే ఉదయం):** హైదరాబాద్‌లోని పలు రవాణా కార్యాలయాల్లో సెప్టెంబరు 15 నుంచి కార్డులు అందుబాటులో లేవు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కూడా ఇదే దుస్థితి. అయినా కార్డులు సమకూర్చడంలో రవాణా శాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. కార్డుల కొరతతో గ్రేటర్‌లోని పలు ఆర్టీఏ కార్యాలయాల్లో స్మార్ట్ కార్డుల జారీ నిలిచిపోయింది. రిజిస్ట్రేషన్ అనం తరం వారాల తరబడి వాహనదారులు నిరీక్షించాల్సిన వస్తోంది. కార్డుల కొరతతో ఆర్సీలు ఎప్పుడు వస్తాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏటా స్మార్ట్ కార్డుల సరఫరా బాధ్యతలను టెండర్ ప్రక్రియ ద్వారా ఏజెన్సీలకు అప్పగిస్తారు. గత కాంట్రాక్ట్ గడువు ఆగస్టుతో ముగిసినట్లు అధికారులు చెబుతున్నారు. అయినా ఇప్పటికీ కొత్త ఏజెన్సీని ఎంపిక చేయలేదు. టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని రవాణా శాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

#### జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష కార్డులు..

రవాణా శాఖలో రిజిస్ట్రేషన్లు, డ్రైవింగ్ లైసెన్స్‌ల తీరును బట్టి ఎన్ని కార్డులు కావాలన్నది కాంట్రాక్టు ఏజెన్సీకి తెలియజేస్తారు.

మిగతా.. 2లో

## రేవంత్ పాలనలో రాజ్యాంగం ఖూనీ

### పట్నం మహేందర్ రెడ్డి చీఫ్ విప్ ఎలా?

### ఆయన మా పార్టీకి చెందిన ఎమ్మెల్సీ

### ఏ పార్టీవారికి విప్ జారీ చేస్తారు?

### చైర్మన్ బులెటిన్‌తో అనర్హతకు బలం

### గవర్నర్, సీఎస్‌కు లేఖరాస్తాం: హరీశ్

### కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకోలేదా?

### దీనికి మీరేం సమాధానం చెబుతారు

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కౌంటర్






**హైదరాబాద్, అక్టోబరు 13 (నమస్తే ఉదయం):** అధికార కాంగ్రెస్ రాజ్యాంగ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని, బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన పట్నం మహేందర్‌రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇస్తారని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. ఆదివారం శాసనమండలిలో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. అనర్హత వేటు వేయాల్సిన కౌన్సిల్ చైర్మన్ స్వయంగా మహేందర్‌రెడ్డి చీఫ్ విప్‌గా ఎంపికైనట్లు బులెటిన్ ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. మండలి చైర్మన్ వద్ద మహేందర్‌రెడ్డిపై అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉందని, ట్రైబ్యునల్ చైర్మన్‌గా దాని మీద నిర్ణయం తీసుకోవాలని, ఇలాంటి సమయంలో అధికారపార్టీ చీఫ్‌విపగా అదే కౌన్సిల్ చైర్మన్ బులిటెన్ ఎలా జారీ చేస్తారని ప్రశ్నించారు.

దాన్ని పరిష్కరించకపోగా.. ఇప్పుడు మండలి చీఫ్‌విపగా ఆయన్ను నియమిస్తూ చైర్మన్ ఇచ్చిన బులెటిన్ అనర్హత పిటిషన్‌కు మరింత బలం చేకూర్చిందని, దీన్నికూడా అనర్హత పిటిషన్‌లో సాక్ష్యంగా చేరుస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో రాజ్యాంగం ఎలా ఖూనీ జరుగుతుందనే దానికి ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీని కాంగ్రెసలో చేర్చుకొని చీఫ్ విప్ పదవి ఇవ్వడంపట్ల అభ్యంతరం వ్యక్తంచేశారు. బిల్‌పాస్ చేయించడం, ప్రభుత్వ బిజినెస్ జరిగేలా చూడాల్సిన బాధ్యత చీఫ్ విప్‌దని, అలాంటప్పుడు ఆయన ఎవరికి విప్ జారీచేస్తారు? అధికార పార్టీ సభ్యులకా? ప్రతిపక్ష పార్టీ సభ్యులకా? అని నిలదీశారు. పట్నం మహేందర్‌రెడ్డి ఏ పార్టీకి చెందిన వ్యక్తి అనేది కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. పీఏసీ చైర్మన్ పదవి విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వ్యవహరించిందని విమర్శించారు. మహేందర్‌రెడ్డిని చీఫ్ విప్‌గా నియమించడంపై రాష్ట్ర గవర్నర్‌కు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డీవోపీటీకి కూడా ఫిర్యాదు చేస్తూ లేఖ రాస్తామని వెల్లడించారు.

పాతతేదితో.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీని చీఫ్‌విపగా నియమించి నట్లు తాజాగా బులెటిన్ విడుదల చేసి.. అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారని.. హరీశ్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి మార్చి15న గెజిట్ నోటిఫికేషన్ ద్వారా పట్నం మహేందర్‌రెడ్డిని


మిగతా.. 2లో



## కొండారెడ్డిపల్లిలో సీఎం దసరా సంబరాలు

### కుటుంబసభ్యులతో కలిసి జమ్మిచెట్టుకు పూజలు

**నాగర్‌కర్నూల్, అక్టోబరు 13 (నమస్తే ఉదయం):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో దసరా సంబరాలు జరుపుకొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన.. పండగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం మధ్యాహ్నం 12:44 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి హెలికాప్టర్‌లో వచ్చిన సీఎంకు గ్రామస్థులు, అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అధిక సంఖ్యలో హాజరైన మహిళలు బతుకమ్మలతో సాదరంగా ఆహ్వానించారు. కోలాటం, యక్షగానాలు, పూర్ణకుంభంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఘనమైన స్వాగతం లభించింది. హెలీప్యాడ్ నుంచి ప్రత్యేక వాహనంలో నూతన గ్రామపంచాయతీ భవన ప్రాంగణానికి చేరుకున్న ఆయన సోలార్ పైలట్ ప్రాజెక్టు, గ్రంథాలయం, బీసీ కమ్యూనిటీ భవనాలను ప్రారంభించారు.



కొండారెడ్డిపల్లిలో ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తన ఇంటికి చేరుకున్నారు. కుమార్తె నైమిషారెడ్డి ఆయనకు హారతి పట్టారు. సాయంత్రం ఆరు గంటల సమయంలో సతీమణి గీత, కుటుంబ సభ్యులతో కలిసి జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఇంటికి చేరుకుని అక్కడున్న అభిమానులు, గ్రామస్థులను పలకరించిన తర్వాత 8:30 గంటల సమయంలో రోడ్డు మార్గంలో తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌కు బయల్దేరి వెళ్లారు.

సీఎం వెంట ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, నారాయణరెడ్డి, రాజేషరెడ్డి ఉన్నారు. కొడంగల్‌లో శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్‌లు సుధీర్, లింగ్యానాయక్, అసిస్టెంట్ కలెక్టర్ సిక్తాపట్నాయక్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, కడా అధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌కుమార్ తదితరులు పూలమొక్కలు అందించి సీఎం రేవంత్‌కు స్వాగతం పలికారు.

మిగతా.. 2లో

## జనంలోకి కెసిఆర్!

### డిసెంబర్‌లో కార్యాచరణ ప్రకటించే అవకాశం


### కాంగ్రెస్ సర్కార్ ఏడాది పూర్తి చేసుకునేంతవరకు వేచిచూసే ధోరణి

### తనను కలుస్తున్న పార్టీ నేతలకు సంకేతాలు

### క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆరా

### రేవంత్ సర్కార్ పనితీరుపై అభిప్రాయాల సేకరణ

### ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలే కేంద్రంగాఆందోళనలు నిర్వహించాలని శ్రేణులకు బిఆర్ఎస్ అధినేత సూచన



**హైదరాబాద్,అక్టోబరు 13 (నమస్తే ఉదయం):** బిఆర్ఎస్ అధినే త కెసిఆర్ డిసెంబర్ నెలలో తన తదుపరి కార్యాచరణ ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. కాం గ్రెస్ సర్కార్ ఏడాది పూర్తి చేసుకున్న తర్వాత వి విధ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని ఆ యన భావిస్తున్నట్లు సమాచారం. తనను కలుస్తు న్న నేతలకు బిఆర్ఎస్ అధ్యక్షుడు ఈ మేరకు సం కేతాలు ఇస్తున్నట్లు తెలిసింది. జిల్లా కేంద్రాలు, జిల్లాల్లో పార్టీ కార్యక్రమాల్లో కొంత వేగం పెంచాలని స్థానిక సమస్యలపై సత్వరమే స్పందించాలని నేతలతో కెసిఆర్ పార్టీ నేతలతో అన్నట్లు తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంటే ఇంకా చాలా అంశా లపై స్పష్టత వస్తుందని, అ ప్పుడు సమస్యల ఆధారంగా ప్రజల్లోకి వెళ్తే బాగుంటుందని కెసిఆర్ వారితో అన్నట్లు సమాచారం. పరి స్థితులను బట్టి కార్యాచరణ తీసుకుందామని చెప్పినట్లు తెలిసింది. డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుతీరి ఏడాది అవుతుంది. ఆ తర్వాత కెసిఆర్ కార్యాచరణ ప్రకటించి ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఓటమి అనంత రం బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రజల్లోకి రాలేదు. శాసనసభ సమావేశాల సమయంలోనూ కేవలం బడ్జెట్ రోజు మా త్రమే హాజరయ్యారు. అనంతరం పార్టీ కార్యకలాపాల్లోనూ ఆయన పెద్దగా పాల్గొనలేదు.

బడ్జెట్ స మావేశాల సమ యంలో తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ శాసనసభా పక్ష సమా వేశంలో పాల్గొన్న ఆయన ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలకు దిశానిర్దేశం చేశారు. ఆ తర్వాత ఎలాంటి సమావేశాల్లో పాల్గొనలేదు. తనను కలిసేందుకు వచ్చిన నేతలతో సమావేశమై పార్టీ గురించి, క్షేత్రస్థాయి పరిస్థితుల గురించి ఆరా తీస్తూ వస్తున్నారు.



తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు పలుగు చెరువు మహేష్, గంగని అరుణ్ కుమార్‌లు



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ను కలిసి సన్మానిస్తున్న పలుగుచెరువు మహేష్, అనుముల జాన్ పాల్, తదితరులు



మైలార్ దేవ్‌పల్లిలో జమ్మి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

# ఘనంగా దసరా వేడుకలు

**రాజేంద్రనగర్, అక్టోబరు13(నమస్తే ఉదయం):** రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని పల్లె చెరువు వద్ద దసరా వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకొని శ్రీ బల రామా కృష్ణ భక్త భజన మండలి కమిటీ ఆద్వర్యం లో నిర్వహించిన జమ్మి చెట్టు ప్రత్యేక పూజ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజక వర్గ కాంటెస్టడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రవాణాశాఖలో కార్డుల్లేవ్!

(మొదటి పేజీ తరువాయి)

అవసరాన్ని బట్టి అదనపు కార్డులూ సరఫరా చేయాలని కోరతారు. ఒక్కో కార్డుకు ఏజెన్సీకి రూ.27 చెల్లిస్తుంటారు. రిజిస్ట్రేషన్లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, రెన్యువల్ కోసం ఏటా 25 లక్షల కార్డులు రవాణా శాఖకు అవసరమని అధికారులు చెబుతున్నారు. ఇందులో లక్ష నుంచి 1.2 లక్షల కార్డులు జీహెచ్ఎంసీ పరిధిలో వినియోగిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌కు ఒక్కో వినియోగదారుడి నుంచి రూ.1035 తీసుకుంటున్నారు. ఇందులో స్మార్ట్ కార్డు రూ.200, పోస్టల్ చార్జీ రూ.35, దరఖాస్తుకు రూ.200, టెస్ట్ ఫీ పేరిట రూ.300, సర్వీస్ చార్జీ రూ.300 వసూలు చేస్తున్నారు. వినియోగదారుల నుంచి సర్వీస్ చార్జి వసూలు చేస్తున్న రవాణా శాఖ.. ఆ మేరకు సేవలు అందించడంలో మాత్రం నిర్లక్ష్యం చూపుతోంది.

### వాహనదారుల ఇబ్బందులు..

రిజిస్ట్రేషన్ అయిన 24 గంటల్లో యాప్ నుంచి కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సాంకేతిక వినియోగంపై అవగాహన లేని వాహనదారులకు మాత్రం ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో అవస్థలు తప్పడం లేదు. రశీదు చూపించినప్పటికీ ఇన్ని రోజులైనా కార్డు ఎందుకు తీసుకోలేదు? ఒరిజినల్ ఆర్‌సీ చూపించాల్సిందే.. అని వాహనదారులతో పోలీసులు వాగ్వాదానికి దిగుతున్నారు. గ్రేటర్‌లోని ఆర్‌టీఏ కార్యాలయాల్లో రోజూ సగటున 2 వేలకుపైగా వాహనాల రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ఈ లెక్కన గత రెండు, మూడు వారాలుగా దాదాపు లక్ష వరకు కార్డులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం.

అధునాతన సాంకేతికతతో స్మార్ట్ కార్డుల విధానం అందుబాటులోకి తీసుకొచ్చినా.. రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యంతో పౌర సేవలు పారదర్శకంగా అందడం లేదు. పలు కార్యాలయాల్లో డ్రైవింగ్ లైసెన్స్ కార్డుల జారీలోనూ జాప్యం జరుగుతోంది. రవాణా శాఖ రోజూ 3000–3500 వరకు డ్రైవింగ్ లైసెన్స్‌లను జారీ చేస్తోంది. కార్డుల కొరత విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అయినా ఇంకా సరఫరా కాలేదని ఓ అధికారి తెలిపారు. టెండర్ ప్రక్రియ జరుగుతోందని.. త్వరలో 3 లక్షల కార్డులు అందుబాటులోకి వస్తాయని రవాణా శాఖ వర్గాలు పేర్కొన్నాయి.

# రేవంత్ పాలనలో రాజ్యాంగం ఖూనీ

(మొదటి పేజీ తరువాయి)

చీఫ్ విప్‌గా నియమించారు. అలాంటప్పుడు.. 2024 ఆగస్టు13న జారీ చేసిన జీవోఆర్‌టీ నంబరు 1075 ద్వారా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన్ను ఎమ్మెల్సీగానే పరిగణించారు. చీఫ్‌విప‌గా గుర్తించలేదని తెలిపారు. అదేవిధంగా 2024 సెప్టెంబరు 17న జీవోఆర్‌టీ నంబరు 1213 ద్వారా పట్నం మహేందర్‌రెడ్డిని ప్రజాపాలన దినోత్సవంలోనూ కేవలం ఎమ్మెల్సీగా మాత్రమే పేర్కొన్నారని,. చీఫ్ విప్‌గా జీవోలో ఎందుకు సూచించలేదని ప్రశ్నించారు.

### హరీశ్‌రావు ప్రతిదాన్ని రాజకీయం చేస్తున్నారు: దుద్దిళ్ల

ప్రతిపక్ష స్థానంలో ఉన్న మాజీమంత్రి హరీశ్ రావుకు ప్రతిదాన్ని రాజకీయం చేయడం అలవాటుగా మారిందని రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి చీఫ్‌విప్ పదవి ఇవ్వడంపై హరీశ్ చేసిన వ్యాఖ్యలపై ఆదివారం ఆయన స్పందించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అన్ని వ్యవస్థలను ఆయన రాజకీయాల్లోకి లాగుతున్నారన్నారని విమర్శించారు. శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఉన్నపుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎసలో ఎలా చేర్చుకున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో.. హరీశ్ రావుకు రాజ్యాంగం గుర్తుకు రాలేదా? పీఏసీ చైర్మన్ పదవిని సంప్రదాయం ప్రకారం ప్రతిపక్షానికే ఇచ్చామని చెప్పారు. ఎమ్మెల్యేల అనర్హత వేటు అంశం కోర్టుపరిధిలో ఉందని.. న్యాయస్థానాది తుది నిర్ణయమన్నారు.


# ఇకో-టూరిజమ్ అభివృద్ధికి శరవేగంగా అడుగులు

**హైదరాబాద్,అక్టోబర్ 13 (నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణ పర్యాటకం (ఇకో టూరిజం) అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఉన్న సుందర, రమణీయ ప్రదేశాలు, ఆధ్యాత్మిక కేంద్రాలతో కలిసి ఇకో టూరిజం అభివృద్ధి చేసేందుకు బృహత్తర ప్రణాళికను అమలు చేయబోతోంది. ఇందుకోసం అటవీశాఖ మంత్రి ఆధ్వర్యంలో సీనియర్ అధికారులతో ఒక కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నియమించింది. ఈ కమిటీ ఒడిశా, కర్ణాటక, ఇంకా ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పర్యావరణ పర్యాటకంలో ఆయా ప్రాంతాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయనుంది. అధ్యయనం అనంతరం ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ఇకో–టూరిజం పాలసీని రూపొందించేందుకు పటిష్ట ప్రణాళికను రూపొందించనుంది.

అటవీ, పర్యావరణ శాఖకి ఈ వార్షిక బడ్జెట్‌లో రూ.1,064 కోట్ల కేటాయింపును ప్రభుత్వం ప్రతిపాదించింది. మూడు నెలల్లోగా కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, అటవీ చట్టంలోని నిబంధనలను పరిగణనలోకి తీసుకుని డ్రాఫ్ట్ ఎకోటూరిజం పాలసీ కోసం కమిటీ సిఫార్సులను అందించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు ప్రభుత్వం తాజాగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కమిటీ కనీసం మూడు సమావేశాలు నిర్వహించడం ద్వారా మూడు నెలల్లోగా పర్యావరణ పర్యాటక విధానానికి సంబంధించిన ముసాయిదా (డ్రాఫ్ట్) కోసం కమిటీ సిఫార్సులను అందించాల్సి ఉంటుంది. తెలంగాణా రాష్ట్రంలో విస్తారమైన అటవీ సంపద ఉంది. ఎన్నో సుందర జలపాతాలు, వన్య జీవులు, డ్యాంలు (ఆనకట్టలు), జలాశయాలు ఉన్నాయి. రాష్ట్రంలోని 12 సర్క్యూట్లలో 40 ఎకో టూరిజం స్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం గుర్తించింది. ప్రస్తుతం ఉన్న అడవులను పరిరక్షించుకుంటూ, వాటిని మరింత విస్తృతపరచి, అటవీ వైశాల్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో అటవీ పరిరక్షణ, అభివృద్ధికి దోహదపడే విధంగా ఇకో–టూరిజమ్‌ను పెంపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

దీనిలో భాగంగా పటిష్టమైన ఇకో–టూరిజం విధానాన్ని రూపొందించడానికి రాష్ట్రంలోని ఏడు అటవీ ప్రాంతాలు –అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, కవ్వాల్ టైగర్ రిజర్వ్, వికారాబాద్ –అనంతగిరి సర్క్యూట్, ఖమ్మంలోని కనకగిరి, అదిలాబాద్‌లోని కుంటాల జలపాతం, కొత్తగూడెంలోని కిన్నెరసాని, పాకాల, ఏటూరునాగారం సర్క్యూట్‌లను గుర్తించారు. ఇకో టూరిజం అభివృద్ధి ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రాష్ట్రానికి ఆదాయ వనరులు పెద్ద ఎత్తున సమకూరుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. రాష్ట్రంలోని అడవులలోని పర్యావరణ పర్యాటక అవకాశాలను అన్వేషించడానికి, అధ్యయనం చేయడానికి, పర్యావరణ పర్యాటక విధానాన్ని రూపొందించడానికి ప్రభుత్వం ఇప్పటికే నియమించిన కమిటీ పని చేస్తోంది.

ఈ కమిటీలో అటవీ, పర్యావరణ మంత్రి అధ్యక్షతన, కమిటీ సభ్యులుగా ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ప్రిన్సిపల్ సెక్రటరీ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ, అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, గిరిజన సంక్షేమ కమిషనర్, దేవాదాయ శాఖ కమిషనర్, భారతీయ పరిశ్రమల శాఖ సమాఖ్య ప్రతినిధి, జూ పార్క్ డైరెక్టర్, వరల్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ ప్రతినిధి, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధి, సభ్య కార్యదర్శిగా టిఎస్ఎఫ్‌డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇకోటూరిజం) ఉంటారు. ఇంకా ఈ కమిటీలో హాస్పిటాలిటీ, అడ్వెంచర్ టూరిజం పరిశ్రమలు, ఎన్జీఓలు లేదా రాష్ట్రంలోని పులుల రిజర్వు విభాగంలోని అటవీ



అధికారుల నుండి మరో నలుగురు ప్రత్యేక ఆహ్వానితులుగా చేర్చే అవకాశం ఉంది.

### ఇకో టూరిజంలో భాగంగా చేపట్టే చర్యలు

కమిటీ అందజేసిన ముసాయిదా నివేదిక అనంతరం ప్రభుత్వం ఇకో టూరిజం అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతుంది. దీనిలో భాగంగా క్షేత్రస్థాయిలో కొన్ని చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రతిపాదించింది. అటవీ ప్రాంతాల వెలుపల ఉన్న ప్రభుత్వ భూమి, అటవీ భూములలోని ప్రాంతాలు, పర్యావరణ, సున్నిత మండలాల్లోని ప్రైవేట్ భూములను పర్యాటక ప్రయోజనాల కోసం గుర్తించడం, అటవీ ప్రాంతాల పరిధిలో ఉండే ప్రతిపాదిత స్థలాలపై టిఎస్ఎఫ్‌డిసి, అటవీ శాఖ పాత్రలను నిర్వచించడం జరుగుతుంది. అలాగే పెట్టుబడులు, స్పాన్సర్షిప్లను ఆకర్షించడానికి వ్యాపార నమూనాలను సూచించడం, ప్రైవేట్ వ్యవస్థాపకతను పెంపొందించడం, రక్షిత ప్రాంతాలలో వన్యప్రాణి సఫారీలు, ఇతర ప్రకృతి – సాహస–పర్యాటక ప్రణాళికల అవకాశాన్ని గుర్తించడం వంటి అంశాలపై కసరత్తు చేపడుతుంది.

స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం, స్థానిక గిరిజన సంఘాల జీవనోపాధి అభివృద్ధిని మెరుగుపరచడానికి వ్యూహాలను రూపొందించడం, రాష్ట్రంలో అడవులు, జీవవైవిధ్యం పెంపొందించడానికి స్థిరమైన పర్యావరణ పర్యాటకాన్ని నిర్ధారించడానికి చర్యలు చేపడుతుంది. ఇప్పటికే ఉన్న జాతీయ పార్కులు, జూలాజికల్ పార్కులను మెరుగుపరచడానికి వ్యూహాలతో ముందుకు రావడం తద్వారా పర్యాటకానికి కొత్తరూపురేఖలు తీసుకువచ్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. దేవాదాయ శాఖ, పర్యాటక శాఖ, సాంస్కృతిక శాఖ, రవాణాశాఖలతో కూడిన టూరిజం సర్క్యూట్ల సింక్రొనైజేషన్ కోసం సలహాలు అందించడం వంటి అంశాలను పరిశీలిస్తుంది. అడ్వెంచర్, రిక్రియేషన్, ఆధ్యాత్మిక, వారసత్వ, సినీ, వెడ్డింగ్, నేచర్ వైల్డ్ లైఫ్, హెరిటేజ్–కల్చర్ తదితర అంశాల ఆధారంగా మరిన్ని ప్రాంతాలను గుర్తించి వాటిని ఎకో టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపట్టేందుకు అవసరమైన సూచనలు ఇవ్వాల్సి ఉంటుంది.



# బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే

**కవితకు బెయిల్ రావడమే నిదర్శనం**

**పేదల పొట్టగొడుతున్న బిజెపి ప్రభుత్వం**

**కొండా సురేఖ, సీతక్కలపై కావాలనే దుష్ప్రచారం**

**మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్**

**హైదరాబాద్,(నమస్తే ఉదయం):** బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని‌చెప్పడానికి లిక్కర్ కేసులో కవితకు బెయిల్ రావడమే నిదర్శనమని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపించారు. అదే కేసులో అరెస్ట్ అయిన మనీష్ సిసోడియా కు బెయిల్ రావడానికి ఎందుకు అన్ని నెలలు పట్టిందని ఆయన ప్రశ్నించారు. బీజేపీ పదేళ్ల కాలంలో బీద ప్రజల పొట్ట కొట్టిందని, దేశంలో అధిక రేట్లు పెంచుతూ ప్రజలను ఇబ్బంది పెట్టిన బీజేపీకి బీద ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. బీద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మూసీ ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీకి లోపాయికారి ఒప్పందం ఉందని, ఇరువురు కలిసి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడమే టార్గెట్‌గా పెట్టుకున్నారని పీసీసీ చీఫ్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్న క్రమంలో హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ వెనక్కి తీసుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఇష్యూ ఆ రోజే క్లోజ్ అయిందన్నారు. రేవంత్ కేబినెట్ నుంచి కొండా సురేఖను తప్పిస్తాంటూ జరుగుతున్న ప్రచారం లో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై పార్టీ అధిష్టానం సైతం ఎటువంటి వివరణ తమను కోరలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కావాలని చేసినవి కావని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ వైఖరి వల్లే కొండా సురేఖ అలాంటి వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందన్నారు. అయినా ఆమె అలా మాట్లాడాల్సింది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక ఇదే అంశంలో హీరో నాగార్జున కోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. ఈ కేసులో కోర్టు ఏం చెబుతుందో చూద్దామన్నారు. అలాగే ఫిరోజ్ ఖాన్‌పై ఎంఐఎం దాడి ఘటనపై సైతం పీసీసీ చీఫ్ స్పందించారు. ఎంఐఎంతో స్నేహం వేరు, శాంతిభద్రతలు వేరని ఆయన పేర్కొన్నారు. ఫిరోజ్ ఖాన్‌పై దాడి విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు. అయితే దాడుల విషయంలో తమ ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. అయితే ఇతర పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కొంత ఇబ్బందికర వాతావరణం ఎదురవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో చేరికలకు ప్రస్తుతానికి బ్రేక్ వేశామన్నారు.ఇక దసరా పండగ వేళ.. రెండో విడత కార్పోరేషన్ పదవులు కేటాయించాలని ముందుగా అనుకున్నా మన్నారు. కానీ కుదరలేదని చెప్పారు. అయితే దీపావళి లోపు మాత్రం రెండో విడత కార్పొరేషన్ పదవులు కేటాయిస్తామని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే తాను జిల్లాల పర్యటనకు వెళ్తానని ఆయన ప్రకటించారు. భావితరాల భవిష్యత్ కోసమే హైడ్రా ఏర్పాటు చేశామన్నారు. మూసీ అభివృద్ధికి రూ. లక్షా యాభై వేల కోట్ల కేటాయించినట్లు వస్తున్న వార్తల్లో ఎక్కడా నిజం లేదన్నారు. అలా అని తాము ఎక్కడ ప్రకటించ లేదన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వందేళ్ల దోపిడీ జరిగిందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. మేము ప్రతిపక్ష పాత్రలో ఉన్నప్పుడు మంచి పద్ధతిలో సోషల్ మీడియాని వాడుకున్నాం. బీఆర్ఎస్ అనైతికంగా డబ్బులు వెదజల్లి సోషల్ మీడియాతో తప్పులు ప్రచారం చేయిస్తుంది. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాని దిగజారి వాడుతుంది. సురేఖ, సీతక్క బలమైన నాయకులు కాబట్టే సోషల్ మీడియాలో టార్గెట్ చేస్తున్నారు. బీసీ వ్యవహారం విషయంలో మల్లన్న బీసీల పక్షాన మాట్లాడారు. బీసీలపై మాట్లాడితే అప్పుడే పార్టీ లైన్ తప్పారు అనడం సరికాదన్నారు.

# అలయ్ బలయ్‌తోనే రాజకీయ జేఏసీ

(మొదటి పేజీ తరువాయి)

### సీఎం వచ్చిన సందర్భంలో తోపులాట

సీఎం రేవంత్‌రెడ్డి వచ్చిన సమయంలో తోపులాట జరిగింది. సీఎంను వేదిక వద్దకు తీసుకెళ్లేందుకు సెక్యూరిటీ సిబ్బంది ప్రత్యేకంగా రోప్ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సీఎంను కలిసేందుకు అభిమానులు ముందుకు రావడంతో పోలీసులు, వెంట ఉన్న సెక్యూరిటీ సిబ్బంది అడ్డు వచ్చిన వారిని తోసేశారు. కేంద్ర సమాచార మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్‌ను గొంతు పట్టేసి నెట్టేశారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరిని బూటు కాళ్లతో తొక్కడంతో గాయమైంది.

సెక్యూరిటీ సిబ్బంది వల్ల తీవ్రంగా ఇబ్బంది పడ్డ శ్రీధర్, యాదగిరి.. 'సెక్యూరిటీ అంటే చంపడమా?' అంటూ సామాజిక మాధ్యమాల వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తన గొంతును నొక్కేశారని శ్రీధర్ వాపోతే, తన కాలును తొక్కేశారని,



మందులు వాడాల్సిన పరిస్థితి ఎదురైందని యాదగిరి వెల్లడించారు. బండారు దత్తాత్రేయ స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించడం వల్ల తాము ఈ కార్యక్రమానికి వెళ్లామని, ఇది సీఎం సెక్యూరిటీ సిబ్బంది చేసిన హత్యాప్రయత్నమేనని ఆరోపించారు. 'సీఎం చుట్టూ ఉన్నవారు చంపేయడానికి సిద్ధమై ఉంటే, మా గతి ఏమిటి? ఉరి తీసినట్లయింది. ఒక దశలో చనిపోతాననే భయం వేసింది' అని శ్రీధర్ ఆందోళన వ్యక్తం చేశారు. మమ్మల్ని పక్కకు వెళ్లమని చెప్పి, వారు ముఖ్యమంత్రికి కాపలాగా ఉండొచ్చని, ఆ ఇంగితం లేకపోతే వారు రక్షకులా, రజాకార్లా, కిరాయి గూండాలా? అని దుయ్య బట్టారు. 'నా ప్రాణం పోతే ముఖ్యమంత్రిగారు బాధ్యత తీసుకుంటారా? ఒకవేళ చస్తే మీరు ఏం చేస్తారు? సంతాపం తెలియజేస్తారా? నా కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇస్తే చాలా?' అని మండిపడ్డారు. 'ముఖ్యమంత్రి గారూ మీరు వేదికపైకి వచ్చేముందు జనాన్ని చంపేయకండి' అని విన్నవించారు. దత్తాత్రేయకు సైతం పలు సూచనలు చేశారు. 'అలయ్ బలయ్ పేరుతో అందరినీ ఇబ్బంది పెట్టే బదులు తిండిలేని వారికి అన్నదానం చేయండి. ఇంకేం వద్దు. చిన్న తప్పుగా తీసి పడేయకండి' అని సూచించారు.

### నోరూరించిన వంటలు

అలయ్ బలయ్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వంటలు అతిథులకు నోరూరించాయి. ప్రత్యేకంగా తెలంగాణ వంటకాలతో పాటు ఉత్తరాది వంటకాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వచ్చిన ముఖ్యఅతిథులకు విజయలక్ష్మి స్వయంగా వడ్డించారు.

# కొండా VS రేవూరి

**కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ విభేదాలు.. ?ధర్మారంలో ఫ్లెక్సీ వివాదం**

**ఎమ్మెల్యే ఫొటో లేదని రగడ.. మంత్రి, ప్రకాశ్‌రెడ్డి వర్గాల ఘర్షణ**

**పోలీసులపై సురేఖ ఆగ్రహం.. సీఐ కుర్చీలో కూర్చోవడంపై వివాదం**

**కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ విభేదాలు.. ధర్మారంలో ఫ్లెక్సీ వివాదం**

**గీసుగొండ, అక్టోబర్ 13 (నమస్తే ఉదయం):** వరంగల్ జిల్లా కాంగ్రెసలో వర్గవిభేదాలు భగ్గుమన్నాయి. జిల్లా మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వర్గీయుల మధ్య తలెత్తిన వివాదం.. మంత్రి సురేఖ స్వయంగా




పోలీసస్టేషన్‌కు వెళ్లి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసేదాకా వెళ్లింది. దసరా ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ పరకాల నియోజకవర్గంలోని ధర్మారంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఈ వివాదానికి కారణమైంది. ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి ఫొటో లేకపోవడంతో కొండా వర్గీయులతో రేవూరి వర్గీయులు వాగ్వాదానికి దిగారు. మరుసటి రోజు ఆ ఫ్లెక్సీ చినిగి ఉండటంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. మంత్రి వర్గీయులు తనపై దాడికి పాల్పడ్డారంటూ ఎమ్మెల్యే రేవూరి



వర్గానికి చెందిన వ్యక్తి గీసుకొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు వారిని స్టేషన్‌కు తీసుకువచ్చి కొట్టారని ఆరోపిస్తూ కొండా వర్గీయులు ఆదివారం ధర్మారం వద్ద రాస్తారోకో చేశారు. విషయం తెలుసుకున్న మంత్రి సురేఖ పెద్దసంఖ్యలో అనుచరులతో కలిసి పోలీసస్టేషన్‌కు ఆటోలో వచ్చారు. నేరుగా తమవారి వద్దకు వెళ్లి మాట్లాడారు. పోలీసులు తమను కొట్టారని వారు మంత్రికి చెప్పటంతో డీసీపీపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేషన్ నుంచే వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్ ఝాకు ఫోన్ చేసి ఎస్ఐ, సీఐ, డీసీపీలను రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. కొద్దిసేపటికి స్టేషన్‌కు చేరుకున్న సీపీ.. మంత్రి వర్గీయులతో ఆమె ముందే మాట్లాడారు. దీంతో శాంతించిన మంత్రి స్టేషన్ నుంచి బయటికి వెళ్లిపోయారు. అయితే పోలీసస్టేషన్‌కు వచ్చిన మంత్రి కొండా సురేఖ.. సీఐ కుర్చీలో కూర్చోవడం కొత్త వివాదానికి దారితీసింది. ప్రొటోకాల్ నిబంధనల్ని మంత్రి ఉల్లంఘించారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న కొలన్ సుభాష్ రెడ్డి, జాలిగం చిత్తారీ తదితరులు

# మాజీమంత్రి సబితా ఇంద్రా రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ నాయకులు

**రాజేంద్రనగర్, అక్టోబరు13(నమస్తే ఉదయం):** మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గంశాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డిని రాజేంద్ర నగర్ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, డి.రమేష్ ముదిరాజ్, జాలిగం చిత్తారి, సుధాకర్ ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, శివ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, సంతు తదితరులు ఉన్నారు.





చిన్న అనంతగిరి శివాలయంలో దసరా ఉత్సవాలలో పాలపిట్టను ఎగురవేస్తున్న ప్రనవభక్తం సమాజం ప్రతినిధులు,దసరా ఉత్స వాలు నిర్వహిస్తున్న హైదర్‌గూడ గ్రామస్తులు

# చిన్న అనంతగిరి శివాలయంలో భక్తిశ్రద్ధలతో దసరా ఉత్సవాలు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 13(నమస్తే ఉదయం):** అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ లో దసరా ఉత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. చారిత్రక చిన్న అనంతగిరి శివాలయం కేంద్రంగా ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో అత్తాపూర్ చుట్టుపక్కల ప్రాంతాల కు చెందిన అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా 85 అడుగుల భగవద్వజం ఆవిష్కరణ జరిగింది.



మాజీ మంత్రి సబితా రెడ్డికి శాలువా, స్వీట్లు అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్



యువనేత కార్తీక్ రెడ్డిని సన్మానిస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్త

# మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, నాయకులు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 13(నమస్తే ఉదయం):** దసరా పండుగ పురస్కరించుకొని మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డికి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌కి చెందిన నాయకులు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ చౌరస్తాలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి సబితా రెడ్డిని బాబుల్ రెడ్డి నగర్ మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు సబితా రెడ్డికి శాలువా అందజేసే స్వీట్లు అందజేశారు. సబితా రెడ్డి బాబు రెడ్డి నగర్ నుంచి వచ్చిన నాయకులందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచిపెట్టారు. అంతకు ముందు శ్రీనగర్ కాలనీలోని మాజీ మంత్రి సబితా రెడ్డి స్వగృహంలో బిఆర్ఎస్ యువనేత పి.కార్తీక్ రెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

సబితా రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ వర్డ్ కమిటీ సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్తా, బస్తీ నాయకులు కొంపల్లి జగదీష్, రాజు, అశోక్ కుమార్, సందీప్ గుప్త, కిషోర్, రామకృష్ణ, రవి, ప్రవీణ్, సన్నీ కుమార్, బి ఎల్ పి ఎల్ అనిల్ రాయుడు, సింహాద్రి, రీషి, కార్తీక్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



జమ్మి చెట్టును సంరక్షించిన పెద్ద రాములు సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ మూల మల్ల భీమ్ రెడ్డి



ఏపుగా పెరిగిన జమ్మి చెట్టు

# జమ్మి చెట్టు పెంచి మతసామరస్యంగా నిలిచిన గ్రామస్తులు

**జమ్మి చెట్టును సంరక్షించిన మదగం పెద్ద రాములును సన్మానించిన మాజీ సర్పంచ్ మూల మల్ల భీమ్ రెడ్డి**

**కొత్తకోట, అక్టోబర్ 13(నమస్తే ఉదయం):** మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో దసరా పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు జరుపుకున్నారు. గ్రామంలో దసరా పండుగ సందర్భంగా నూతనంగా జమ్మి చెట్టు కట్ట నిర్మించిన ఎండి నజీర్ , చెట్టును సంరక్షించిన మధుగం పెద్ద రాములు ను గ్రామ పెద్దలు, వనపర్తి రోడ్ మాజీ మార్కెట్ చైర్మన్ మూలమల్ల రాజేశ్వరి భీమ్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, బుద్వేల్‌కు చెందిన మూల శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో మృతి

**రాజేంద్రనగర్, అక్టోబరు13(నమస్తే ఉదయం):** గత మూడు నెలలుగా అనారోగ్యం తో బాధ పడుతున్న బీజేపీ రంగా రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, బుద్వేల్ నివాసి మూల శ్రీనివాస్ గౌడ్ (52) శనివారం రాత్రి 10 గంటలకు మృతి చెందారు. అకస్మాత్తుగా ఆరోగ్యం క్షీణించడం తో చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లగా అర్ధ రాత్రి 1. 00 గం లకు ప్రాణాలు కోల్పోయారు. మూల శ్రీనివాస్ గౌడ్ అంతిమ యాత్ర ఆదివారం మధ్యాన్నం జరిగింది.బుద్వేల్ స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి. రాజేంద్రనగర్ అసెంబ్లీ లో మూల శ్రీనివాస్ గౌడ్ పార్టీ కోసం ఎంత గానో పని చేసారన్నాను. 1987 నుండి మూల శ్రీనివాస్ గౌడ్ బీజేపీ పార్టీ అంటే పిచ్చి అభిమానం అన్నారు.

బుద్వేల్‌లో ఒకే ఒక్కడుగా నిలబడి. ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎన్ని బాధలు పెట్టిన పార్టీ ని నమ్ముకొని పనిచేస్తూ కార్యకర్తలను తయారు చేస్తు మొండిగా నిలబడి కష్టానికి, నిష్టురానికి తను నమ్ము కున్న సిద్ధాంతం కోసం దేశం కోసం, ధర్మం కోసం, పని చేసారన్నారు. రాత్రనక పగలనక తిండి తిప్పల లేక చేయని నేరానికి జైలు పాలు అయ్యి కుటుంబ సభ్యులకు ఎంతో దుఃఖం చేకూరిన బుద్వేల్‌లోని 13 బూత్ లుండగా, 8 బూత్ లలో ఇతర పార్టిలకంటే బీజేపీ మెజారిటీ సాధించడం శ్రీనివాస్ గౌడ్ వలననే అని చెప్పక తప్పదన్నారు.

నేను చనిపోతే బీజేపీ జెండా కప్పాలి అని అనేక సార్లు అనేవాడని గుర్తు చేశారు. ఎంత పెద్ద నాయకులతో ఐన ముక్కు సూటిగా మాట్లాడేవాడన్నారు.

బుద్వేల్‌లో బీజేపీ అంటే శ్రీనివాస్ గౌడ్ అని అన్నారు. అతను లేని లోటు తీర్చలేమన్నారు. శ్రీనివాస్ గౌడ్ కు భార్య మూల లత, ఇద్దరు కుమారులు మూల యశ్వంత్ గౌడ్, మూల ప్రణవ్ గౌడ్‌లు ఉన్నారన్నారు. శ్రీనివాస్ అంతిమ యాత్రలో బీజేపీ నాయకులు అమర్ హై ..? అమర్ హై ......శ్రీనివాస్ గౌడ్ అని, జోహార్ శ్రీనివాస్ గౌడ్.... జోహార్ జోహార్ అని నినాదాలు చేశారు.

అంతిమ యాత్రలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్ గౌడ్, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్,కార్పొరేటర్ తొకల శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ళ పార్లమెంట్ కన్వీనర్ ఎన్. మల్లా రెడ్డి , జిల్లా కార్యదర్శి ఎం కొమరయ్య, అసెంబ్లీ కన్వీనర్ పి మల్లేష్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరని సదానంద్, సీనియర్ నాయకులు బి. కుమార్, లోహిత్ రెడ్డి, వెంకటేష్. డివిజన్ అధ్యక్షులు జి బాబురావు, షాబాధ విజయ్ కుమార్, అడికే జనార్ధన్, రావుల భాస్కర్, మొంద్ర గౌరీ శంకర్, డి. సత్యనారాయణ, జోగి రవి, బండారి బాలకృష్ణ, ఎన్. జగన్, ఈ .వేణుగోపాల్, టీ మల్లేష్ , భాస్కర్ యాదవ్, రాఘవేందర్, రాపర్తి రాకేష్ గౌడ్, స్థానిక నాయకులు పెంటన్న, దేవేందర్ గౌడ్, చంద్రమౌళి గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





మూల శ్రీనివాస్ గౌడ్ అంతిమయాత్రలో పాల్గొన్న బీజేపీ నాయకులు

# మార్కండేయనగర్ శ్రీవీరాంజనేయ పొదుపు సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక

**- అధ్యక్షుడిగా గద్దె యాదగిరి**

**మైలార్‌దేవ్‌పల్లి,అక్టోబర్13(నమస్తే ఉదయం):** పొదుపరితనం ప్రతి ఒక్కరిలో ఉన్నప్పుడే ఆర్థికంగా ఎదగవచ్చని మార్కండేయనగర్ శ్రీవీరాంజనేయ పొదుపు సంఘం అధ్యక్షుడు గద్దె యాదగిరి అన్నారు. శనివారం విజయదశమి పర్వదినం సందర్భంగా దేవాలయం అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పొదుపు సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. దేవాలయం అభివృద్ధి కోసం 2022లో ఏర్పాటు చేసిన ఈ సంఘం గత రెండు సంవత్సరాలుగా 275 మంది సబ్యులతో 50 లక్షల టర్నవర్తో ముందుకు సాగుతుంది. సంఘం పాలకవర్గం నూతన అధ్యక్షుడిగా గద్దెయాదగిరి ని ఏకగ్రీవంగా పాలకవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధి వాటి నిర్వాహణ జరుగడానికి పొదుపు సంఘాలు ఎంతో దోహద పడుతాయని అన్నారు. నిత్య పూజలకు అయ్యే ఖర్చులను పొదుపు సంఘాల ద్వారా వచ్చే ఆదాయాన్ని దేవాలయాలకు ఖర్చు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దేవాలయంలో పొదుపులు చేసుకొని దేవాలయ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. వీరాంజనేయ పొదుపు సంఘం నూతన పాలకవర్గం అధ్యక్షుడిగా గద్దెయాదగిరి. ఉపాధ్యాయుడిగా గది సౌదయ్య. కోట పవన్ ప్రధాన కార్యదర్శిగా బాస క్రిష్ణ సహాయకార్యదర్శిగా వర్కాల చందు. కోషాధికారిగా గంజి ధనుంజయ్ పాలకవర్గం సభ్యులుగా బాత్కు విజయ్ గంజి జగదీష్ .ఉడుత సూరి, రావుల నవీన్ గుత్తి మల్లేష్ లు ఎన్నికయ్యారు.




మార్కండేయ నగర్ శ్రీఆంజనేయ పొదుపు సంఘం నూతన కార్యవర్గం

# రహదారులపై రద్దీ..

**సెలవులు ముగియడంతో పల్లెల నుంచి పట్నం తిరుగు పయనమైన ప్రజలు**

**జాతీయ రహదారులపై భారీగా ట్రాఫిక్‌జామ్‌లు**

**రుసుం వసూలు చేయకుండానే దుద్దెడ టోల్‌ప్లాజా గేట్లు ఎత్తివేత**

**హైదరాబాద్,అక్టోబరు13(నమస్తే ఉదయం):** హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై చౌటుప్పల్‌లో భారీగా వాహనాల రద్దీ నెలకొంది. వందల సంఖ్యలో వాహనాలు హైదరాబాద్ వైపు వస్తుండటంతో రద్దీగామారింది.దసరా పండుగను సొంతూర్లలో బంధుమిత్రులతో కలిసి జరుపుకు న్న పలువురు సంబురాలు ముగియడంతో తిరు గు పయనమయ్యారు. సోమవారం నుంచి ప్రభుత్వ కార్యాలయాలు, మంగళవారం నుంచి విద్యాలయాలు ప్రారంభం కానుండటంతో హై దరాబాద్‌కు చేరుకునేందుకు బయలుదేరారు. దీంతో జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసి పోయింది. పంతంగిలోని టోల్‌ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. రద్దీకి అనుగుణంగా టోల్‌బూత్‌లను ఏర్పాటు చేశారు.



తెలంగాణ ప్రాంతంలో దసరా, బతుకమ్మ పండుగ లు ఘనంగా నిర్వహించుకుంటారు. దసరా సెలవులు కావడంతో, చిన్నాపెద్దా అంతా కలిసి కుటుంబ సమేతంగా హైదరాబాద్ నుంచి తమ స్వస్థలాలకు వెళ్లారు. ఈ నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే వాహనాలతో కరీంనగర్ -హైదరాబాద్ జాతీయ రహదారి రద్దీగా మారింది. భాగ్యనగరంలో నివాసం ఉన్న తెలంగాణ ప్రాంత వాసులు స్వస్థలాల నుంచి కార్లు, ఇతర వాహనాల్లో హైదరాబాద్‌కు పయనం అవ్వడంతో హుస్నాపూర్ టోల్ గేట్ వద్ద వాహనాలతో రద్దీ పెరిగింది. కరీంనగర్ నుంచి మొదటి టోల్ ప్లాజా వద్ద వాహనాలు భారీగా వరుస కట్టాయి. ఫాస్ట్ ట్యాగ్ ఉన్నప్పటికీ వాహనాలు ఎక్కువగా వస్తుండటం వల్ల, టోల్‌గేట్ దగ్గర జాప్యం జరుగుతోంది.



మత్తులో ఉన్న యువకుల దాడిలో గాయపడ్డ అనిల్ కుమార్



మందుబాబుల ఆగడాలను అరికట్టాలంటున్న స్థానికులు

# రాజేంద్రనగర్ సర్కిల్ ఎర్రబోడలో రెచ్చిపోయిన మందు బాబులు

**రాజేంద్రనగర్, అక్టోబరు13(నమస్తే ఉదయం):** వాకింగ్ చేసి ఇంటికి వస్తున్న ఓ వ్యక్తి పై మత్తులో ఉన్న ఐదుగురు యువకులు దాడి చేసి గాయపరిచారు. ఆదివారం ఉదయం ఈ సంఘటన రాజేంద్రనగర్ సర్కిల్ ఎర్ర బోడ నలందనగర్ లో జరిగింది. వివరాలలోకి వెళితే నలంద నగర్ కు చెందిన అనిల్ కుమార్ ఆదివారం ఉదయం వాకింగ్ కు వెళ్లి బైక్ పై ఇంటికి వస్తున్నాడు. అతనికి సైట్ ఉండటంతో కళ్ళద్దాలు పెట్టుకున్నాడు. ఆ ప్రాంతంలో కూర్చున్న ఐదుగురు యువకులు అరేయ్ ఇటు రా అని పిలిచి... మా ముందే కళ్ళద్దాలు పెట్టుకుంటావా తీయ్ అంటు అనడం తో గొడవ మొదలైంది. అలా ఎందుకు అంటున్నారు అంటే కర్రలతో దాడి చేసి గాయపరిచారు. అడ్డు వచ్చిన వారి పై సైతం దాడి చేసి గాయపరిచారు. పార్కింగ్ చేసిన కారు అద్దాలు ధ్వంసం చేశారు. తరచూ మత్తులో ఉండి వచ్చి పోయే వారి పై పోకిరీలు దాడి చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.

అనిల్ కుమార్ రాజేంద్రనగర్ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## దేశంలో నెంబర్ వన్ టాక్ షో అన్‌స్టాపబుల్ షో ఒక విస్ఫోటనం

ఆహా ఓటీటీ ప్లాట్‌ఫారమ్, ఎన్‌బికె మోస్ట్ ఎవైటెడ్ అన్‌స్టాపబుల్ సీజన్ 4 ను శనివారం అనౌన్స్ చేసింది. మునుపెన్నడూ చూడని సూపర్ హీరో పాత్రలో లెజెండరీ, షో హోస్ట్ నందమూరి బాలకృష్ణను ప్రజెంట్ చేసే అద్భుతమైన ఫస్ట్ లుక్, 3డి యానిమేటెడ్ ప్రోమోని లాంచ్ చేసింది. ట్రైలర్ లాంచ్ సందర్భంగా నటసింహం నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ..అందరికీ దసరా శుభాకాంక్షలు. గెలుపు అన్నది మన చేతుల్లోనే ఉంది. ఏదైతే కొత్తగా అనుకుంటామో ఆ జయం మనల్ని వరిస్తుంది. విజయానికి ప్రతీక ఈ దసరా శరన్నవరాత్రులు. అన్‌స్టాపబుల్ మొదలవడమే ఒక విస్ఫోటనం. విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు గారు నాకు కేవలం తండ్రి గానే కాకుండా గురువుగా దైవంగా భావిస్తాను. ఆయన ఎంతో ముందు చూపుతో వినూత్నమైన చిత్రాలు, అద్భుతమైన పాత్రలు చేశారు. ఆయన స్ఫూర్తి తోనే అన్‌స్టాపబుల్ ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ షో కూడా వేరే ఎవరైనా అడిగి ఉంటే చేసేవాడిని కాదు. కేవలం అరవింద్‌గారి కోసమే ఒప్పుకొన్నా. అన్‌స్టాపబుల్ అండ్ టీమ్ అంతా ఒక కుటుంబ సభ్యులులా పనిచేస్తూ కష్టపడ్డాం. ఆ కష్టానికి ఫలితమే అన్‌స్టాపబుల్ సక్సెస్. ఐఎండీబీ వరల్డ్ ర్యాంకింగ్స్‌లో ఈ షో 18వ స్థానంలో వుంది. అందరికీ కృతజ్ఞతలు' తెలిపారు.



## 'విశ్వంభర' అంచనాలు మించేలా ఉంటుంది

మెగాస్టార్ చిరంజీవి, వశిష్ట, యువి క్రియేషన్స్ 'విశ్వంభర'- ప్రేక్షకులని మెగా మాస్ బియాండ్ యూనివర్స్ లోకి తీసుకెళ్ళిన విజువల్లీ స్టన్నింగ్ టీజర్ మెగాస్టార్ చిరంజీవి హైలీ యాంటిసిపేటెడ్ క్రేజీ సోషియో-ఫాంటసీ ఎంటర్‌టైనర్ 'విశ్వంభర'. తన డెబ్యు మూవీ బింబిసారతో బ్లాక్ బస్టర్ అందించిన దర్శకుడు వశిష్ట 'విశ్వంభర' ను అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా తీర్చిదిద్దుతున్నారు. సక్సెస్ ఫుల్ నిర్మాణ సంస్థ యు.వి. క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది. మేకర్స్ ప్రామిస్ చేసినట్లుగా, దసరా సందర్భంగా మోస్ట్ అవైటెడ్ విశ్వంభర టీజర్ లాంచ్ చేశారు. విజువల్ స్టన్నింగ్ టీజర్, మూవీ ప్రిమైజ్ ని ప్రజెంట్ చేస్తూ ప్రేక్షకులని మెగా మాస్ బియాండ్ యూనివర్స్ లోకి తీసుకెళ్ళింది. మిస్టికల్ ల్యాండ్ స్కేప్ లో చేపల ఆకారంలో ఉన్న పక్షులు ఆకాశంలో ఎగురుతూ, గర్జించే ఖడ్గమృగాలు, ఎగిరే గుర్రాలని విజువల్ వండర్ గా ప్రజెంట్ చేస్తూ టీజర్ ఓపెన్ అయింది. ఒక దుష్ట శక్తి ఈ రాజ్యంలో అరాచకం సృష్టిస్తుంది. "విశ్వాన్ని అలుముకొన్న ఈ చీకటి విస్తరిస్తున్నంత మాత్రాన వెలుగు రాదని కాదు..ప్రశ్నలు పుట్టించిన కాలమే సమాధానాన్ని కూడా సృష్టిస్తుంది. విర్రవీగుతున్న ఈ అరాచకానికి ముగింపు పలికే మహాయుద్ధాన్ని తీసు కొస్తుంది" అనే పవర్ ఫుల్ వాయిస్ తో టీజర్ నెక్స్ట్ లెవల్ కి వెళ్ళింది. ఈ చీకటిని అంతం చేయడానికి మునుపెన్నడూ లేనివిధంగా ఒక లెజెండ్ వస్తారు.



## 'ఈశ్వర్' రీ రిలీజ్

పాన్ ఇండియన్ స్టార్, డార్లింగ్ ప్రభాస్ ఈశ్వర్ మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రభాస్ బర్త్ డే సందర్భంగా ఈశ్వర్ మూవీని రీ రిలీజ్ చేయనున్నారు. అక్టోబర్ 23న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. ఈ క్రమంలో మూవీ ట్రైలర్‌ను అదిరిపోయేలా కట్ చేసి రిలీజ్ చేశారు.


రీ ఇంట్రడ్యూసింగ్ ప్రభాస్ అంటూ వదిలిన ఈశ్వర్ ట్రైలర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. నీ చేతిలో డబ్బుంటే.. నా ఛాతిలో దమ్ముంది అంటూ ప్రభాస్ చెప్పిన మాస్ డైలాగ్స్, యాక్షన్ సీక్వెన్స్, కామెడీ, రొమాంటిక్ సాంగ్స్ ఇలా అన్నింటినీ ట్రైలర్‌లో పొందుపర్చారు. ఈ మూవీని జయంత్ సీ పరాన్జీ తెరకెక్కించారు. కె. అశోక్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

ప్రస్తుతం ఈ మూవీని లక్ష్మీ నరసింహా మూవీస్ రీ రిలీజ్ చేస్తున్నారు. అసలే టాలీవుడ్ ఆడియెన్స్ అంతా కూడా రీ రిలీజ్‌లను ఓ పండుగలా సెలెబ్రేట్ చేసుకుంటున్నారు. ఇక ఇప్పుడు ప్రభాస్ బర్త్ డేని కూడా ఈశ్వర్ రీ రిలీజ్‌తో గ్రాండ్‌గా సెలెబ్రేట్ చేసుకునేందుకు డార్లింగ్ ఫ్యాన్స్ రెడీగా ఉన్నారు.

## నాని ఓదెల2 లాంచ్

నేచురల్ స్టార్ నాని సెన్సేషనల్ హిట్ 'దసరా' తర్వాత హైలీ యాంటిసిపేటెడ్ సెకండ్ కొలబరేషన్ కోసం దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ నిర్మాత సుధాకర్ చెరుకూరితో మళ్లీ చేతులు కలిపారు. చనాని ఓదెల2 స్టన్నింగ్ పోస్టర్‌తో అనౌన్స్ చేశారు. ఈ ప్రాజెక్ట్ దసరాకి 100 రెట్లు ఇంపాక్ట్ ని క్రియేట్ చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు నాని ఇటీవలే చెప్పారు. దసరా పలు అవార్డులను అందుకోవడం, హ్యూజ్ పాపులారిటీని సాధించడంతో, ఈ పాన్ ఇండియా చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడాయి. మేకర్స్ దసరా శుభ సందర్భంగా సినిమాని గ్రాండ్ గా లాంచ్ చేశారు, శ్రీకాంత్ ఓదెల మునుపెన్నడూ చూడని మాస్ క్యారెక్టర్‌లో నానిని ప్రెజెంట్ చేసే గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో ఆకట్టుకునే, లార్జర్ దెన్ లైఫ్ కథని రూపొందించారు. మోస్ట్ ఫెరోషియస్ పాత్ర కోసం నాని మేకోవర్ కి సిద్ధంగా ఉన్నారు.





## 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' మొదటి గీతం

ప్రాంతీయ భాషా చిత్రాలతోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అతికొద్ది మంది కథానాయకులలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ప్రేక్షకులకు ప్రత్యేకమైన మరియు మరపురాని థియేట్రికల్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్మాతలు భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రజాసేవకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చిత్రీకరణకు విరామం ఇచ్చిన పవన్ కళ్యాణ్, ఇటీవలే తిరిగి చిత్రీకరణలో పాల్గొన్నారు. హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్ర బృందం చిత్రీకరించింది. పవన్ కళ్యాణ్‌తో పాటు 400 - 500 మంది ఆర్టిస్టులు పాల్గొన్న ఈ భారీ యుద్ధ సన్నివేశానికి యాక్షన్ దర్శకుడుని ప్రత్యేకంగా నియమించారు. ఇప్పుడు, దసరా శుభ సందర్భంగా నిర్మాతలు చాలా ప్రత్యేకమైన వార్తను ప్రకటించారు. త్వరలోనే ఈ సినిమా నుంచి మొదటి గీతం విడుదల కానుంది. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులు ఆనందపడే మరో విషయం ఏంటంటే తెలుగులో ఈ పాటను స్వయంగా పవన్ పాడారు. ఈ గీతాన్ని ఇతర భాషలలో ఇతర గాయకులు పాడారు.

### సినీ ప్రముఖుల సమక్షంలో

## "పెన్ డ్రైవ్" ప్రారంభం

శ్రీ కృష్ణ మూవీస్ బ్యానర్ పై కటకం వెంకటేశ్వర్లు సమర్పణలో విష్ణు వంశీ, రియా కపూర్ హీరో హీరోయిన్లుగా దర్శకుడు ఎంఆర్ దీపక్ రూపొందిస్తున్న సినిమా "పెన్ డ్రైవ్". కె.



రామకృష్ణ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. బుజ్జి బొగ్గారపు సహ నిర్మాత. నేటితరం ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా సమకాలీన కథా కథనాలతో తెరకెక్కనున్న ఈ సినిమా పలువురు సినీ ప్రముఖుల ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి సాయి కుమార్ క్లాప్ నివ్వగా...నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. నిర్మాత కె రామకృష్ణ కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు ఎంఆర్ దీపక్ మాట్లాడుతూ - టెక్నాలజీ మనకు ఎంతగానో అందుబాటులోకి వచ్చింది. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. కానీ కొందరు దుర్వినియోగం చేస్తూ క్రైమ్స్‌కు పాల్పడుతున్నారు.

టెక్నాలజీతో క్రైమ్స్ చేయడం సులువే కానీ తప్పించుకోవడం కష్టం. టెక్నాలజీని మంచికి ఉపయోగించాలనే మంచి సందేశాన్ని మా పెన్ డ్రైవ్ చిత్రంలో చెబుతున్నాం. ఇంటర్నెట్, సోషల్ మీడియాలో ఉచితంగా వచ్చే దేనికీ ఆశపడకూడదు. అలా ఆశపడితే ఇబ్బందులు పడతారనే అంశాన్ని చూపిస్తున్నాం. ఈ నెల 22వ తేదీ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి నాలుగు షెడ్యూల్స్ లో సినిమా పూర్తి చేస్తాం అన్నారు.




## రామ్ పోతినేని రాబిన్‌హుడ్ అనౌన్స్‌మెంట్

ఉస్తాద్ రామ్ పోతినేని తన 22వ మూవీని దసరా పండగ సందర్భంగా అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'తో అలరించిన మహేష్ బాబు పచ్చిగొల్ల ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌కి దర్శకత్వం వహించనున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ టాలీవుడ్ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుంది. రాబిన్‌హుడ్22 రామ్ కెరీర్‌కు సిగ్నిఫికెంట్ ఎడిషన్ కానుంది. ఇటీవల యాక్షన్-ఓరియెంటెడ్ పాత్రలతో అలరించిన రామ్ ఈ మూవీలో ఓ యూనిక్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. రామ్ స్టైలిష్ మేకోవర్‌లో కనిపించనున్నారని అనౌన్స్‌మెంట్ పోస్టర్ ద్వారా తెలుస్తోంది.

ఈ చిత్రం ఇంపాక్ట్ ఎమోషన్స్‌ని ఎక్స్ ఫ్లోర్ చేయనుంది. రామ్ కెరీర్‌లో ల్యాండ్‌మార్క్ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుంది. దర్శకుడు మహేష్ బాబు తన మునుపటి చిత్రాలలో హ్యూమర్, ఎమోషన్స్ బ్లెండ్ చేసి అలరించారు , అప్ కమింగ్ మూవీ కంప్లీట్ ఎంటర్ టైనర్ గా ఉంటుందని హామీ ఇచ్చారు.

## "దో కమీనే" సినిమా ప్రారంభం

టాలీవుడ్‌లో పలు సూపర్ హిట్ చిత్రాలను రూపొందించిన దర్శకుడు సముద్ర వారసులు అరుణ్ మహాశివ, రామ్ త్రివిక్రమ్ హీరోలుగా "దో కమీనే" సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. "షోలే", "ఆర్ఆర్ఆర్" కలిపితే ఎలా ఉంటుందో అలాంటి స్క్రిప్ట్ తో ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రాన్ని హారిక సమర్పణలో చందు క్రియేషన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ చంద్ర పులుగుజ్జు నిర్మిస్తున్నారు. సముద్ర దర్శకత్వం వహిస్తున్నారు. తస్మయి, శ్రీ రాధ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవంలో యాక్టర్స్ శ్రీకాంత్, సుమన్, దర్శకులు బి గోపాల్, ఎఎస్ రవికుమార్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి సుమన్ క్లాప్ నివ్వగా బి.గోపాల్ ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు, హీరో శ్రీకాంత్ స్క్రిప్ట్ అందించారు, నందమూరి మోహనకృష్ణ కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వి సముద్ర మాట్లాడుతూ - పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా దో కమీనే సినిమాను రూపొందిస్తున్నాం. మా మూవీ ప్రారంభోత్సవానికి ఎంతోమంది మిత్రులు, పెద్దలు




వచ్చి ఆశీర్వదించారు. వారికి కృతజ్ఞతలు చెబుతున్నాం. నా మిత్రుడు చంద్ర ఈ సినిమాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. నవంబర్ 3వ వారం నుంచి దో కమీనే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం.


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733